# ఊరేగింపు

## కప్పగంతుల మల్లికార్జునరావు

శ్యామలరావు కార్మికుడు కాదు. కానీ కార్మిక పార్టీకి నాయకుడు.

ఆ పార్టీకి కొన్ని సిద్ధాంతాలున్నాయి. అవేమిటో శ్యామలరావుకి తెలీయవు. తెల్సుకోవాలన్న వుత్సాహం ఆసక్తి అతనికి లేవు

అయినా అతనా పట్టణంలో ఆ పార్టీకి నాయకత్వం వహిస్తున్న ఎందరో వృద్ధులను అవతల నెట్టేసి నాయకుడు కాగలిగేడంటే అది అతని కార్యదీక్షాదక్షతకు నిదర్శనం. అతను సైకాలజీ చదవకపోయినా గ్రూప్ మెంటాలటీ, మాబ్ సైకాలజీ అతనికి తెల్సినంత బాగా మరెవ్వరికీ తెలియవు జనాన్ని సమీకరించటంలో వుత్తేజ పర్చటంలో అతనికతనే సాటి. తప్పులో వొప్పులో అర్థవంతంగానో. అర్థరహితంగానో ఎలాగోలాగో అనర్ఘళంగా జనాన్ని ఆకట్టుకునే వుపన్యాసమివ్వటంలో అతను దిట్ట ఈ కళలన్నీ అతను అభ్యసించి నేర్చుకొన్నవి కావు కర్ణుడికి సహజ కవచ కుండలాల్లా, స్వతస్సిద్ధంగా, వరప్రసాదంలా అబ్బేయి అతనికి.

ఇన్ని పార్టీలు వుండగా అతనా కార్మిక పార్టీలోకి ఎందుకు దూకినట్లు ? ఇది అతనికే తెలియని ప్రశ్న ? ఏదో శక్తి తనని అందులోకి తీసుకు వచ్చిందని అతనికి తెల్సు. నిజానికి ఆ పార్టీలో చేరేక కూడా ఎన్నో క్లిష్ట సమయాల్లో తననేదో శక్తి ఆవహించి నడిపించిందని అతని నమ్మకం. కానీ ఆభక్తులకి 'అతీంద్రియ శక్తి' అనో 'సిక్స్త్‌సెన్స్' అనో పేర్లు పెట్టటాన్ని మాత్రం అతను అంగీకరించడు.

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పండుగలా జనుపుకొనే దినం అది.

శతాబ్ద క్రితం కార్మికులు సంఘటిత శక్తి రూపు దాల్చకముందు కార్మికవర్గం అంతా శ్యామలరావు నాయకత్వం వహించే పార్టీ మోనాపలీ. కానీ ఆ తర్వాత కార్మికవర్గంలో అనేక వర్గాలు కలిసేయి. ప్రతి రాజకీయ పార్టీకి కార్మిక శక్తిని వెనకేసుకు రావటం ఫేషనయింది. అంచేత అన్నిపార్టీల వారికి అది పండుగే. అందరూ 'కార్మికులంతా ఏకం కావాలి' అని నినాదాలిస్తారారోజు. ఊరేగింపులు జరుపుతారు.

అన్ని పార్టీల వారు జరిపే వూరేగింపుకన్నా తమ పార్టీ జరిపే వూరేగింపు జనాన్ని ఆకర్షించాలంటే ఏం చేయాలి ?

ఇలాంటి సమస్య నెదుర్కొన్నప్పుడు శ్యామలరావుకు మార్గం చూపే శక్తి ఈ సారీ వో ఆలోచనను ఇచ్చింది.

కాస్తంత ఆలోచన వస్తే అల్లుకుపోగల సమర్థుడు శ్యామలరావు. వెంటనే పట్టణంలోని అన్ని 'డివిజన్'లలోని పార్టీ శాఖల ప్రతినిధుల్ని సమావేశపర్చాడు. తగు ఆదేశాలిచ్చాడు. శాఖల నాయకులు వుత్సాహంతో వెళ్ళి కార్యక్రమ విజయానికి ప్రయత్నాలు ఆరంభించారు.

*   *   *

ఎర్రగా నవ్వుతూ కార్మికదినం రానేవచ్చింది.

శ్యామలరావు ప్రతి డివిజన్‌కు వెళ్ళి ఆయా శాఖల వూరేగింపు ప్రయత్నాలని పరిశీలించి వచ్చాడు. తను ప్లేన్ చేసిన వ్యూహాన్ని గురించి అందరికీ విశదంగా పదేపదే చెప్పేడు. అన్నీ అతను అనుకొన్నట్టే జరుగుతాయని, ఆ సాయంత్రం జరగబోయే వూరేగింపు బ్రహ్మాండంగా జరుగుతుందని, తనకి మరింత పేరు వస్తుందన్న నమ్మకం కలిగింతనికి

సాయంకాలమయింది. కార్మిక సంరంభం ఆరంభమయింది.

శ్యామలరావు పార్టీ వారి వూరేగింపులు. చిన్న చిన్న పిల్ల కాలువల్లా మెయిన్ రోడ్లలోకి రానారంభించాయి.

సరిగ్గా ఆ సమయంలో శ్యామలరావుకు ఆ పట్టణానికి ఇరవయిమైళ్ళ దూరంలో వున్న వో వూరికి వెళ్ళాల్సిన అవసరం అర్జంటుగా వచ్చింది. స్వయంగా వెళ్ళక తప్పని పరిస్థితి !

వెళ్ళటానికే నిశ్చయించుకొన్నాడు శ్యామలరావు.

ఊరేగింపులన్నీ సభాస్థలానికి చేరుకుని సభ ఆరంభమయేసరికి ఎంత లేదన్నా రాత్రి ఎనిమిది గంటలవుతుంది.

అప్పుడు నాలుగు గంటలే అయింది. మరో నాలుగు గంటల్లో ఇరవై మైళ్ళు వెళ్ళి రాలేడా తను ? ఆరుగంటలకే రాగలడు.

పైగా ఏదిచేసినా తను పద్ధతి ప్రకారం చేస్తానని అతని సన్మానం సభకు అవసరమైన ఏర్పాట్లన్నీ జరిగిపోయాయి. ఊరేగింపులన్నీ అనుకొన్నట్లుగా జరుగుతాయి. తాను రాకపోయినా ప్లాన్‌చేసిన వాటిలో ఏవీ ఆగవు !

ముఖ్య కార్యకర్తలతో మాత్రం తన ప్రయాణాన్ని గురించి చెప్పేడు. మరెవ్వరికీ ఆ విషయం తెలియనివ్వద్దని ఆదేశించాడు.

"మీరు రాకపోవటం అంటూ వుండకూడదు. మీరు రావాలి. వచ్చేదాకా సభను మొదలుపెట్టం"

అది కార్యకర్తల అభిమానానికి నిదర్శనం.

కానీ శ్యామలరావు రాకుండా వుండగలడా ? తను ప్లాన్‌చేసి అమలు జరుపుతున్న 'స్పెక్టేక్యులర్ షో'ను కనులారా తిలకించకుండా వుండగలడా ?

"మోటార్‌బైక్ మీద వెళ్తున్నా ఆరుగంటలకల్లా తిరిగి వచ్చేయనూ ?"

"మాలో ఎవరమైనా తోడుగా రామా ?"

"ఎందుకు ? ఇక్కడ మరో కార్యకర్త లోటు ఏర్పడదూ ?"

పురవీధుల్లోగుండా మోటార్ సైకిల్ మీద మెల్లగా వెళ్తూ ఒక్కో వూరేగింపు ఎలా బలుస్తున్నదీ గుర్తించి తృప్తిగా నవ్వుకొంటూ మోటార్ సైకిల్ స్పీడు పెంచాడు శ్యామలరావు.

*   *   *

ఊరేగింపు...ఊరేగింపులు...

ఎర్రగా నవ్వుతూ కార్మికదినం రానేవచ్చింది. శ్యామలరావు ప్రతి డివిజన్‌కు వెళ్ళి ఆయా శాఖల వూరేగింపు ప్రయత్నాలని పరిశీలించి వచ్చాడు. తను ప్లాన్ చేసిన వ్యూహాన్ని గురించి అందరికీ విశదంగాపదేపదేచెప్పేడు.




వీప కార్మికులు హక్కులకోసం రక్షణకోసం జరుపుతున్న ఊరేగింపులు...

“ప్రపంచ కార్మికులంతా ఏకంకండి” అని పిలుపు నిస్తూ నినాదాలు చేస్తూ జరుగుతున్న ఊరేగింపులు... అయితే...

కేవలం పాదచారులై ఏవో నినాదాలు చేస్తూ సాగివెళ్ళే వూరేగింపులు కొన్ని వాటినెవరు గుర్తిస్తారు? బీద వూరేగింపులు!

బళ్ళమీద ఊరేగింపులు...

ప్రభలు కట్టిన ఊరేగింపులు...

ట్రాక్టర్లమీద సాగుతున్న ఊరేగింపులు...

బండికి, ప్రభకు, ట్రాక్టరుకు విద్యుద్దీపాలతో తోరణాలు. మైకు సాధనాల ఏర్పాట్లు. ఎర్ర జెండాల రెపరెపలు...

మధ్యలో చిన్న స్టేజి...

ఆ స్టేజీ...ఆ ఊరేగింపులకు కేంద్రస్థానం ఆకర్షణకు నిలయం!

ఆ స్టేజీ మీద ఏముంది?

నాయకుల బొమ్మలా?కార్మికుల పోరాటాల్ని చిత్రించే చిత్తరువులా?

కాదు.

ఆ స్టేజీ మధ్యనున్నది పిండిబొమ్మలు. మర బొమ్మలు, తళుకులు కప్పుకొన్న మాలిన్యపు బొమ్మలు. ప్రాచీన శిలాయుగపు నాగరికతకు ప్రతీకల్లా వున్న దిగంబర ప్రతిమలు!

మైకులు బూతుమాటల్ని పాటలుచేసి సంగీతం పేరిట విన్పిస్తున్నాయి. మరబొమ్మలు ఆ సంగీతానికి అనుగుణంగా బూతుభంగిమల్ని ప్రదర్శిస్తున్నాయి.

పిల్లఏరుల్లా ఆరంభమయిన వాక్కో ఊరేగింపు బరువు పెరగటానికి కారణం ఆ తైతక్కలాటలే.

పది పిల్లఏరులు కలిసిన వానది- మహానది అవుతాయి.

కానీ ఈ ఊరేగింపులనే పిల్లఏరులు అన్నీ కలవక ముందే వాక్కో ఊరేగింపు వాక్కో మహానదిలా బలిసింది.

దారిన పోయేవారు పిండిబొమ్మల తైతక్కల్ని చూడటానికి ఊరేగింపులో కల్సిపోతున్నారు.

ఈలలు...చప్పట్లు...మధ్య మధ్య హఠాత్తుగా గుర్తుకొచ్చినట్లు కార్మికులను గురించిన నినాదాలు...



## రూపాయి

"అమ్మా రూపాయి ఇవ్వవే..." అడిగాడు శీను.


"ఇప్పుడునీకు రూపాయి ఎందుకురా?" అంది వాళ్ళమ్మ విసుగ్గా.

"మర్యాదగా ఇస్తావా, లేదా, స్కూలులో మిడ్డేమీల్స్ తినెయ్యమంటావా?" అన్నాడు శీను.

—ఎస్. సూర్యనారాయణమూర్తి (కాకినాడ)

చీకటి పడింది. లైట్లకు విలువ హెచ్చింది.

ఆ కృత్రిమపు లైట్ల వెలుగులో మలినపు బొమ్మలు మెరుపుతీగల్లా ప్రకాశిస్తున్నాయి.




ప్రక్క పేజీ చూడండి



## దగ్గర

"మనకు చంద్రుడుదగ్గరా? ఢిల్లీదగ్గరా?" అడిగాడు మాస్టారు రామూని.

"చంద్రుడే..." చెప్పాడు రాము.

"ఎలా?" అడిగారు మాస్టారు.

"మనం రోజూ చంద్రుడిని చూస్తాం. కానీ ఢిల్లీని చూడలేం కదా?" అన్నాడు రాము.

—కె. రాధాకిషన్‌రావు (నకిరేకల్)

అన్ని ఊరేగింపులు అనుకొన్న సమయానికి ప్రధాన కూడలి వద్దకు చేరుకొన్నాయి. బళ్ళు... ట్రాక్టర్లు...ప్రభలు...ఆగేయి. వెర్రెత్తిన జనం రోడ్డుకు అడ్డంగా నిలబడి సంబరం చూడసాగేరు.

"కార్మిక దినం రోజున కార్మిక పార్టీ వూరేగింపులో యీ డాన్సులేమిటండి? ఛీఛీ..."ఎవరో ఆ తతంగం అంతా చూచి పక్కవ్యక్తితో అన్నాడు. దాన్ని వూరేగింపు ఛోటా కార్యకర్తల్లో వొకడు విన్నాడు.

"ఎవడ్రా నువ్వు? ఒట్టి బూర్జువాలా వున్నావే! ఇవి జానపద నృత్యకళలు అని తెలీదూ? మీ బూర్జువా డేన్సులనుకొన్నావా? కుళ్ళిపోతున్న ఆ డేన్సులను పూడ్చిపెట్టి ఇలాంటి జానపద కళారూపాలని ఉద్ధరించాలన్నదే మా ధ్యేయం. వీటిని విమర్శించే నువ్వు పెద్ద బూర్జువావి. డౌన్‌డౌన్ బూర్జువాలు..."

బూర్జువాలు అతని నినాదానికి డౌన్‌అయ్యారో లేదో కానీ...ఆ నాట్యాన్ని తిట్టిన అతనుమాత్రం నేలమీదపడి మట్టికరిచేడు.

ఆ పట్టణానికి ఆ కూడలి ఎంత ప్రధానమైనదంటే వొక్క క్షణం ఆ కూడలిలో ట్రాఫిక్ జామ్ అవుతే, నగరంనుంచి కొన్ని ప్రధానమైన పట్టణాలకు వెళ్ళే రోడ్లు కట్ అయిపోతాయి. నగరంలో కొన్ని ప్రధానమయిన రోడ్లను చేరుకునే మార్గాలుండవు.

పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా వచ్చేపోయే వాహనాలను రెగ్యులేట్ చేయటానికి అవస్థపడుతున్నారు. కానీ చాలా వూరేగింపులు అక్కడ సంగమించబోతున్నాయి. అన్ని వూరేగింపులూ ఆకర్షణీయంగా వున్నాయి. ఈ నృత్యం దగ్గర కాస్సేపు—ఆ ట్రేక్టర్ సుందరి శరీర ప్రదర్శనలు కాస్సేపు....ఇలా మార్చిమార్చి చూస్తూ నిలబడిపోయారు జనం.

నిముషాలు పెరిగేకొద్దీ జనం పెరుగుతున్నారే కానీ తరగటంలేదు.

ఆఖరికి జరగకూడనిది జరిగిపోయింది!

* * *


ట్రాఫిక్‌ను మెల్లగా తప్పించుకొని జామ్‌లో ఇరుక్కోకుండా బయటపడ్డ ఆఖరి కారు సదాశివరావుది.

కారు ట్రంక్ రోడ్డుపైన రయ్‌మని దూసుకుపోతోంది.

సదాశివరావు రిస్ట్‌వాచీలో టైమ్ చూచాడు.

ఆరుంబావు!

అతను అక్కడికి నలభై మైళ్ళ దూరంలో వున్న ఓ వూళ్ళో ఏడు గంటలకి ఉపన్యాసం ఇవ్వాలి. టైమ్ సెన్సు, క్రమశిక్షణ వున్న వ్యక్తి ఆయన. కాగా ఆయన ప్రాతినిధ్యం వహించే పార్టీకూడా చెప్పింది ఆచరించటానికి ప్రయత్నించే టటువంటిది.




ప్రక్క పేజీ చూడండి

ఇదేవలే ఆయన ఆధ్వర్యంలో వాళ్ళ పార్టీ మహాసభ వొకటి ఆ వూళ్ళో జరిగింది. ఆ సందర్భంలో పెద్ద వూరేగింపు జరిగింది. అంత పెద్ద వూరేగింపులో అందరినీ ఆకర్షించింది, వూరేగింపులో పాల్గొన్నవారి క్రమశిక్షణ. పోలీసులే నివ్వెరపోయారు ఆ క్రమశిక్షణను చూచి. వారికి పనే తగల్లేదు. ట్రాఫిక్ ఆగలేదు. సరికదా మామూలుకన్నా హాయిగా సాగింది.

ఆ రోజు వూళ్ళో వూరేగింపులు, సభలు, సమావేశాలు వుంటాయని ఆయనకు తెలుసు. కానీ ఊరేగింపుల్లో యీ వేలంవెర్రేమిటి? ఈ ఆకర్షణలేమిటి? ఊరేగింపులు, ప్రదర్శనల ధ్యేయం ప్రజా జీవితాన్ని స్తంభింపచేయటం కాదుగా?

ఆయన ఆలోచనలు కారులో వస్తూ నగరంలో చూచిన వూరేగింపు దృశ్యాలపైనే వున్నాయి. కానీ ఆయన దృష్టి ఎదురు రోడ్డుమీద వుంది.

కారు నగరం దాటి పదిమైళ్ళు వచ్చింది.

ఎదురుగ్గా అనేక వాహనాలు నగరంవైపు పరిగెత్తుతున్నాయి. దేనికి?

అలా పరిగెత్తుతున్న వాహనాలను తప్పించుకొని ఓ మోటార్ సైకిల్ దూసుకుంటూ ముందుకు వస్తోంది. 'డ్రైవర్ కారు స్లో చెయ్యి' కారు స్లో అయి ఆగింది. యీలోగా మోటారు సైకిల్ ముందుకు దూసుకొచ్చింది. కారుకి కొన్ని గజాల దూరంలో రోడ్డుపక్కకు వెళ్ళింది. ఓ చెట్టుకు గుద్దుకుంది.

మోటార్ సైకిల్ వెనకనున్న వాహనాలన్నీ ఆ దృశ్యాన్ని చూచాయి. కానీ ఏ వాహనమూ ఆగలేదు. ఝుయ్‌మని నగరంవైపు దూసుకుపోయాయి.

సదాశివరావు టైమ్ చూచుకోలేదు. కారు దిగేడు. ఏక్సిడెంట్ స్పాట్‌కు నడిచి, కాదు పరుగున వెళ్ళాడు.

మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి క్రింద పడ్డాడు. తలకు బలమైన గాయాలు తగిలేయి. స్పృహ లేదు. మోటార్ సైకిల్ పిప్పిపిప్పి అయింది.

సదాశివం స్పృహ లేకుండా పడివున్న వ్యక్తి నాడి పట్టుకుని చూచాడు. అలా చూస్తుండగా అటునుంచి వెళ్ళే ఓ లారీ వెలుగు ఆ వ్యక్తి మొహంమీద పడింది. కానీ ఆ క్షణంలో సదాశివరావు ఆ మొహాన్ని చూడలేదు. ఆ మనిషిని సాధ్యమయినంత త్వరగా ఎలా నగరంలోని హాస్పిటల్‌కి చేర్చటమా అని ఆలోచిస్తున్నాడు.



## విలువ

"నాన్నారూ! రూపాయి విలువెంత?" అడిగాడు గోపి.


"ఇరవై పైసలుంటుంది బాబూ..." అన్నాడు వాళ్ళ నాన్న.

"అలాగా...అయితే ఈ ఇరవై పైసలు తీసుకుని ఓ రూపాయి ఇవ్వండి..." అన్నాడు గోపి.

—కె.వి. సత్యనారాయణమూర్తి
(కందుకూరు)

ఈలోగా డ్రైవరు కారు తీసుకొని వచ్చాడు. పరిస్థితిని అర్థం చేసుకొన్నాడు.

"సార్! ఇది ఏక్సిడెంట్. పోలీసులకు ముందు కబురుచెయ్యటం మంచిదేమో! మనం పుణ్యానికి పోతే కేసులు, చిక్కులు, మీ కాలం వృధా. కాగా




ప్రక్క పేజీ చూడండి



**రేటు**

"ఏమిటోయ్ ! మీ హోటల్లో రెండు బాయిల్డ్ ఎగ్‌ల రేటు ఎక్కువ గాను, డబుల్ ఆమ్లెట్ రేటు తక్కువగానూ వుందే మిటి?" ఆశ్చర్యంగా అడిగాడు అజయ్.

"డబుల్ ఆమ్లెట్‌లో రెండు గుడ్లు వేశామోలేదో మీరుచూడరుకదా?" చెప్పాడు సర్వర్.

—సజయ్‌శ్రీ (ఆదోని)

మీ ప్రతిపక్షులు ఎన్నెన్నో దుష్ప్రచారాలు చేయవచ్చుగదా ?"

సదాశివరావుకు అవన్నీ తెలుసు. కానీ ఆ స్థితిలో ఆలోచించాల్సిన విషయాలు అవి కాదని అతనికి తెల్సు.

ఆయన వొంగి ఆ వ్యక్తిని చేతుల్లోకి తీసుకొన్నాడు. యజమాని అభిప్రాయం గ్రహించి డ్రైవర్ సహాయం పట్టేడు. ఇద్దరూ కల్సి ఆ వ్యక్తిని కారులోకి చేర్చేరు.

"డ్రైవర్ ! ఫస్ట్ ఎయిడ్ చేస్తాను. లైట్స్ వెయ్యి"

ఆ లైట్ వెలుగులో ఇద్దరూ ఆ వ్యక్తి మొహాన్ని చూచారు.

నిర్వణ్ణులయ్యారు.

* * *

పదిమైళ్ళు ఆఘమేఘాలమీద వచ్చి, సదాశివరావుగారి కారు నగరంలో తక్కున ఆగింది. ఆ వెంటనే ఆ కారువెనుక మరెన్నో వాహనాలు వచ్చి ఆగేయి.

"ఏమయింది డ్రైవర్ ?"

"ట్రాఫిక్ జామ్ అయింది సార్"

ట్రాఫిక్ జామ్ అయివుంటుందని సదాశివరావు వూహించాడు. కానీ ఇంతసేపు వుంటుందని ఆయన వూహించలేదు.

"వెనక్కి పోయి మరో మార్గం గుండా హాస్పిటల్‌కు చేరే అవకాశం వుందా ?"

"లేదు సార్..."

సదాశివరావు వొక్క క్షణం ఆలస్యం చేయలేదు.

"నువ్వు అతడిని చూస్తుండు" అని డ్రైవరుతో చెప్పి జనాన్ని తోసుకుంటూ వాహనాలని తప్పించుకొంటూ కూడలికి వచ్చాడు.

ఈలలు... చప్పట్లు... జనం తాగినవాళ్ళకన్నా ఎక్కువ మత్తులో మునిగివున్నారు.

పోలీసు బలగం వోవైపు నిలబడి ఆ దృశ్యాలను అసహాయంగా చూస్తున్నారు.

పోలీస్ ఆఫీసర్ సదాశివరావునుచూచి గౌరవంగా విష్ చేసేడు.


ట్రాఫిక్ రెగ్యులేట్ కాదా ?"

"ఏం చెయ్యం సార్ ? వాళ్ళ నాయకుడు శ్యామలరావు, వచ్చి చెప్తేకాని యీ ప్రాంతం నుంచి వూరేగింపు కదలదట. అయనవచ్చి యీ దృశ్యాన్ని చూడాలిట. ఫోర్స్ నుపయోగిస్తే లేనిపోని గొడవలేకదాసార్ ?"

సదాశివరావుకు యీ వ్యూహం ఎవరిదో అర్థమయింది. ఊరేగింపు అంతా ప్రీప్లేన్ అన్నమాట !

కానీ ఏ వ్యక్తి అవుతే యీ సంబరాన్ని ప్లేన్ చేసేడో ఆ వ్యక్తి ప్రాణ రక్షణకి యీ సంబరం, వూరేగింపు, ప్రతిబంధకాలయ్యాయే ?

మోటార్ సైకిల్‌ను చెట్టుకు గుద్దేసిన ఏక్సిడెంట్‌లో దెబ్బలు తగిలిన శ్యామలరావు నా కారులో వున్నాడు. అతడిని రక్షించటానికైనా



యీ వూరేగింపు కదిలి వెళ్ళటం మంచిదని నచ్చ చెప్పండి నాయకులకు. ప్లీజ్..."

సదాశివరావు వెనుదిరిగి కారువద్దకెళ్ళాడు.

వెళ్తూ వెళ్తూ పక్కనున్న వో షాప్‌లో నుంచి తన పార్టీ ఆఫీసుకు ఫోన్ చేశాడు!

*　　*　　*

తమ నాయకుడు శ్యామలరావుకు ఏక్సిడెంట్ అయి ప్రాణాపాయదశలో వున్నాడన్న వార్తను పోలీసులు ఎంత చెప్పినా నాయకులు విన్పించుకోలేదు వాళ్ళ వుత్సాహం, గర్వం వాళ్లది!

ఎవరో వో ముఖ్య నాయకుడి చెవిలోపడిందా వార్త శ్యామలరావు పొరుగూరికి మోటార్ సైకిల్ మీద వెళ్ళేడని తెల్సిన నాయకుడతను.

క్షణంలో ఊరేగింపులో నృత్యాలాగేయి. ఆ స్థానంలో ఛోటా నాయకులు వీరంగాలు చేయటం మొదలు పెట్టేరు.


డా॥ పి. వి. కె. రావు B.A.
వైద్యవిద్వాన్ వైద్యచార్య, సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయ నవసరములేదు

హస్తప్రయోగం దరముల బలహీనత శీఘ్రస్కలన ములకు ఆయుర్వేద చికిత్స పోస్టుదారరా చికిత్స కలదు
రావూస్ క్లినిక్
టి.బి. రోడ్, తెనాలి
ఫోన్స్: 700. 1010
Suvarna Agencies Vijayawada


తమ నాయకుడికి ఏక్సిడెంట్ కావటానికి కారకులెవ్వరు?

ఇంకెవరు? కారులో ఆయన్ని తీసుకొచ్చిన తమ పార్టీకి బద్ధ విరోధ పార్టీ నాయకుడు సదాశివరావే!

జనంలో ఆవేశం పొంగింది. ఆయన కారును చేతికిపట్టుకొన్నారు. అందులో సదాశివరావూలేడు శ్యామలరావూలేడు?

దొరికిన డ్రైవరును పట్టుకొని వుతికేరు. కారు గ్లాసులు పగలగొట్టేరు. ఇర్రలు పెట్టికొట్టి కారును తుక్కచేశారు.

అతడిని వాళ్ళ నుంచి రక్షించి, శ్యామలరావును ఎక్కడికి ఎలా తీసికెళ్ళిందీ తెల్సుకొన్నారు పోలీసులు.

సదాశివరావు పార్టీ కార్యకర్తలు వచ్చి బుజాలని స్ట్రెచర్‌గాచేసి శ్యామలరావుని హాస్పిటల్‌కి మోసుకుపోయారు!


హిస్టీరియా పేషెంట్లులా జనం హాస్పటల్‌కు పరుగులు తీసేరు!

*　　*　　*

'ది పేషెంట్ యీజ్ ఆల్‌రైట్ సర్. యూ హేవ్ గివెన్ హిమ్ రీబర్త్'

ఆపరేషన్ థియేటర్ వెలుపల ఆలోచిస్తూ మసకచీకట్లో ఏకాంతంగా కూర్చొని వున్న సదాశివరావు ఆలోచనలోనే వుండి 'థేంక్యూ డాక్టర్' అన్నాడు.

"నిజంసార్. అతనికి పునర్జన్మ ప్రసాదించిన దాత మీరు అతడిని యిక్కడికి తీసుకురావటం మరో అరగంట ఆలస్యమవుతే..."






### భయము

గయోపాఖ్యానం నాటకం జరుగుతోంది.

నారదుడు గబగబా స్టేజిమీదకొచ్చాడు.

గయుడిని చూసి—

"భయుడా! గయముపలదు" అన్నాడు.

—పి. ఆంజనేయులు (శింగనమల)

"అతను నా కళ్ళ బడ్డాడు కనుక నేను మీ దగ్గరికి తీసుకురాగలిగాను డాక్టర్. కానీ ఆ అవకాశం లేక ఎంతమంది ఎన్నిరకాల బాధలుపడ్డారో యివాళ ఆ వూరేగింపు కారణంగా ట్రాఫిక్ మధ్యలో యిరుక్కుపోయి ఎవరెన్నెన్ని విధాల బాధలు పడ్డారో? ఎంతెంత నష్టపోయారో? ఊహించుకొంటూంటే భయం వేస్తున్నది డాక్టర్. సివిలైజ్డ్ సొసైటీలో ఏ కారణం చేతనయినా ప్రజాజీవితాన్ని అలా స్తంభింపచేసే హక్కు ఏ పార్టీకి కాని నాయకుడికి కాని, సంస్థకు గాని వుందా? అలా చేయడం క్రైమ్ కాదూ? కానీ డెమోక్రసీలో అదో హక్కుఅన్నట్లు బల ప్రదర్శనల నిమిత్తం అలా చేయటం ఎంతవరకు సమంజసం?

"ఇంతకీ మీరు తీసుకొచ్చిన ఆ పేషెంట్ ఎవరు?

'ఈ సాయంకాలం ప్రజాజీవితాన్ని స్తంభింప చేయటానికి ప్రణాళికా రచనచేసి, తను తీసుకొన్న గోతిలో తనే అనుకోకుండా దిగబడిపోయి కార్మికపార్టీ నాయకుడు శ్యామలరావు!"

"యూ మీన్—మీపార్టీకి బద్ధవిరోధి?మిమ్మల్ని మాటిమాటికీ తిట్టే ఆశ్యామలరావా? సో... వండర్‌ఫుల్!"

"పార్టీలు మనం ఏర్పరచుకొన్నవి డాక్టర్. మానవత్వం భగవంతుడి వరప్రసాదంకాదూ?"

ఇంతలో హాస్పిటల్ బయట జనసందోహం అరుపులు, కేకలు, నినాదాలు...

శ్యామలరావుకు ప్రమాదంలేదన్న వార్తను విని కార్మికజనం శ్యామలరావుకు జేజేలు కొట్టేరు. అతను నాయకత్వం వహిస్తున్న పార్టీ వర్ధిల్లాలి అని అరిచేరు

ఆ నోటితోనే సదాశివరావు పార్టీ నశించాలని, ఆయననే 'డౌన్‌డౌన్' అని కూడా అరిచారు.

అది కార్మిక పక్షపాతానికి చిహ్నమో, మానవతా రాహిత్యానికి నిదర్శనమో ఆలోచించేవారెవరు? *